నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 457 గురువారం, ఆగస్టు 29, 2024 పేజీలు - 6 వెల : 3/-




## హైడ్రా కేవలం హైదరాబాద్‌కే

# పరిమితమన్న సీఎం

- మీడియాతో చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
- కవితకు బెయిల్ ఎలా వచ్చిందో వివరించిన రేవంత్
- 111 జీవోను గత ప్రభుత్వం ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు
- రూ.17933 కోట్లు రుణమాఫీకి జమ చేశామన్నారు
- పైన ఉన్న అమౌంట్ కట్టేస్తే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు.



హైదరాబాద్‌లో సంచలనంగా మారిన హైడ్రా కూల్చివేతలు, కవితకు బెయిల్, రైతు రుణమాఫీ లాంటి కీలక అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మీడియాతో చిట్ చాట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని.. హైడ్రా తన పని తాను చేసుకుపోతుందని చెప్పుకొచ్చారు. ఓఆర్ఆర్ అవతల ఉన్న గ్రామ పంచాయతీలు కూడా హైడ్రా పరిధిలో ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత

- కవితకు కేటీఆర్ ఏం గిఫ్ట్ ఇచ్చారని చర్చ
- నెట్టింట రకరకాల కామెంట్లు చేస్తున్న శ్రేణులు



## ఒంగోలులో ఎఫ్ఎం రేడియో స్టేషన్

- ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- దేశవ్యాప్తంగా 234, రాష్ట్రంలో 22 చోట్ల ఏర్పాటుకు చర్యలు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 28: కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఎఫ్ఎం రేడియో స్టేషన్లలో ఒంగోలు నగరానికి స్థానం దక్కింది. బుధవారం ఇందుకు సంబంధించి ఢిల్లీ పీఐబీ ద్వారా సమాచారం వెలువడింది.



## పంచాయతీలకు నిధులొచ్చాయ్

- ఖాతాలకు రూ.37.95 కోట్లు
- రూ.4.64 లక్షలు వడ్డీ కూడా జమ
- గ్రామాల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు అవకాశం
- నిధులు లేక కునారిల్లుతున్న పల్లెలకు ఊరట



## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!



- క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం
- రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది
- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

## రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా

# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఉండాలి



హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి వారి కుటుంబాలకు విద్యా, వైద్య, ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత వారం జరిగిన సమీక్షలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. దానికి అనుగుణంగా అధికారులు అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేశారు. అందులో కొన్ని తేడాలు ఉండడంతో మరిన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఆ మార్పులకు అనుగుణంగా అలైన్‌మెంట్ మార్చాలని%ొ% అది ఫైనల్ అయిపోతే తర్వాత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సానుభూతితో వ్యవహరించండి.. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ల ప్రగతిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందుగానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ చేసేటప్పుడు మానవీయ కోణంతో ఆలోచించాలని, భూ నిర్వాసితులతో సానుభూతితో వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో చూసి అలా చేయాలన్నారు. డ్రైపోర్ట్ నిర్మాణం విషయంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని, దూరంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏరకంగా మేలు జరుగుతుందనే విషయం ప్రాధాన్యతలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇవన్నీ అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వే లకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా.. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా%ొ%? సక్సెస్ రేట్ ఎలా ఉంది.. ప్రతిపాదనలేనా%ొ% వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా తనకు నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ –ఆర్ఆర్ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉ ండడం అరుదని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బెంగళూరులో జిందాల్ నేచర్ కేర్ పెట్టారని, మనకు ఉన్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందంటూ అమెరికాలో యాపిల్ పరిశ్రమ అక్కడ యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు%ొ% ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించడానికి ఉన్న అవకాశాలను వివరించారు. ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని, ఫలితాలే లక్ష్యంగా పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలని అలా లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని హెచ్చరించారు.

# డబిల్ పూర్ జెడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

**-95 లక్షలతో 5 అదనపు గదుల నిర్మాణం**
**- ఒసాట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నర్సింహారావు**
**-ఒసాట్ ఎడ్యుకేషనల్ చారిట్రబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు**
**- మాజీ ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గీత భాగ్య రెడ్డి**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి చిన్నారులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది తన లక్ష్యమని ఒసాట్ ఎడ్యుకేషనల్ చారిట్రబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నర్సింహారావు అన్నారు. బుధవారం మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో జెడ్పీ హైస్కూల్ లో సుమారు 95 లక్షలతో ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఒసాట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు స్థానికుల నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. డబిల్ పూర్ గ్రామంలోని జెడ్పీ హై స్కూల్ లో అదనపు గదుల నిర్మాణానికి కృషి చేస్తున్న ఒసాట్ ఒసాట్ ఎడ్యుకేషనల్ చారిట్రబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను స్థానిక మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి సన్మానించారు. అనంతరం డబిల్ పూర్ గ్రామ జెడ్పీ హై స్కూల్ లో 10వ తరగతి టాపర్ విద్యార్థులకు రాజమల్లారెడ్డి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా ఒసాట్ ఎడ్యుకేషనల్ చారిట్రబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నర్సింహారావు మాట్లాడుతూ ఒసాట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేశంలో ఇప్పటివరకు 110 ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థిక సహాయం అందించమని , తెలంగాణలో ఇది రెండో పాఠశాల అని, అంతకు ముందు సంగారెడ్డి జిల్లా సిర్పూర్ కాలనీలో ఒక ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం చేయగా ఇప్పుడు మేడ్చల్ జిల్లా డబిల్ పూర్ హైస్కూల్ కు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. త్వరలోనే తరగతుల నిర్మాణ పనులను ప్రారంభించి ఆరు ఏడు నెలల్లో తరగతి గదులను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి శ్రమ వల్లే ఈ అదనపు తరగతి గదుల నిర్మాణానికి సహాయం అందిందన్నారు. దానికోసం రాజమల్లారెడ్డి ఎంతో శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వినూత్న, మాజీ ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ లు గీత భాగ్యరెడ్డి, సంజీవరావు, సెక్రటరీ ఉమా, మేడ్చల్లా మాజీ కోఆప్షన్ గౌస్, కాంట్రాక్టర్ క్రిష్ణరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సత్యన్నారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఒసాట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సత్యప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నేత భాగ్యరెడ్డి, తలారిఅశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు. డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి ఇతర దేశానికి చెందిన ఒసాట్ అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి కోటి రూపాయలతో స్థానిక హై స్కూల్ లో అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమని డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి కొనియాడారు. తాను అడుగగానే పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి 95 లక్షల రూపాయలను వెచ్చించడానికి ఒసాట్ ఎడ్యుకేషనల్ చారిట్రబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాజ మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి చిన్నారులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది తన లక్ష్యమని, అంతేకాకుండా తన సొంత గ్రామమైన డబిల్ పూర్ హై స్కూల్ అభివృద్ధి లో భాగస్వామ్యం అయితున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు విద్యార్థులు సైతం అంకితభావంతో విద్యను అభ్యసించి మేడ్చల్ జిల్లాలోని డబిల్పూర్ హైస్కూల్ ను నెంబర్ వన్ స్కూల్ గా పేరు తీసుకురావాలని సూచించారు.





# ఒకవైపు మందుల కొరత, మరోవైపు బడుల మూత సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... పరిపాలన పడకేయడంతో జిల్లా ప్రజలకు సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపం తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు దొరకక రోగులు అవస్థలు పడుతుంటే, మరోవైపు ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఫోను లేప్తగిరిలో ఇంత తతంగం జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం చూద్దాం చూస్తుందని మండిపడ్డారు, వానకాలం మొదలైనప్పటికీ పరిశుద్ధ నిర్వాహన చర్యలు తీసుకోకపోవడం వల్ల జిల్లాలోని పల్లెలు, పట్టణాల్లో దోమలు విద్రుంబిస్తున్నాయని, దీంతో ప్రజలు మలేరియా, మరియు డెంగీ వంటి సీజనల్ రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు వైరల్ ఫీవర్ వంటి జరాలు వస్తుంటే వైద్య యంత్రాంగం చూద్దాం చూస్తుందని ఆయన తెలిపారు. వైద్యం కోసం సర్కార్ ఆసుపత్రులకు వెళ్తే అక్కడ మందులు లేకపోవడంతో సరియైన వైద్యం అందడం లేదన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాటు ప్రాంతీయ దావకానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు,కనీసం మూడు నెలల బంపర్ స్టాక్ మందులు ఆసుపత్రిలో ఉండేలా చూడాల్సిన ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఫైరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేకపోవడంతో ప్రైవేట్ దుకాణాల్లో మందులు కొనుగోలు చేయవలసిన దుస్థితి ప్రజలకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన జిల్లా వైద్యాధికారి ఏం చేస్తున్నారు? మండలానికి ఒకఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో డబ్బు కొట్టి మరిచిపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మూసేసి విధంగా చేస్తున్నారని చింత ప్రభాకర్ విమర్శించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకుండా, విద్య వాలంటీర్లను నియమించకుండా చూద్దాం చూస్తున్నారని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న టీచర్ల కొరత వల్ల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు, కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టీచర్ల కొరత లేకుండా ఉండేందుకు గాను విద్యా వాలంటరీలను నియమించి విద్యా బోధన కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని 1247 పాఠశాలల్లో ఒక వంద 11 ఉపాధి పోస్టులు ఖాళీగా ఉంటే పాఠశాలల్లో విద్యా బోధన ఎలా సాగుతుందో పాలకుల సమాధానం చెప్పాలన్నారు. జిల్లా విద్యాధికారులు పాఠశాలలను సందర్శిస్తే సమస్యలు వెలుగు చూస్తాయ్ అన్నారు రాజకీయాలు చేస్తూ రోజులు గడిపేయడం పక్కన పెడితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ పెద్దలకు అర్థమవుతాయి అన్నారు. పరిపాలనను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి వల్ల రోగులకు వైద్యం అందడం లేదని పిల్లలకు విద్యా అంధకా భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు.. ప్రజా పాలనంటూ ప్రచారం చేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రికి పతనమవుతున్న విద్య వైద్య శాఖల తీరు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వం ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లను తక్షణమే నియమించాలని పిల్లలకు విద్యాబోధన జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్పు మార్పు అంటే విద్యా బోధన నడవకపోవడం వైద్య సదుపాయం లేకపోవడమే నిజమైన మార్పుని ఆయన తెలంగాణలో వచ్చే మార్పి ఇదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, గ్రంధాలయాలు సంస్థ చైర్మన్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పోస్టర్ విడుదల.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఓపెన్ స్కూల్ పోస్టర్ను జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి విడుదల చేశారు. అనంతరం కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ, చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు 10, ఇంటర్మీడియట్లో చదువుకోవచ్చు అని అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని ప్రాంతాల నుంచి ఉన్నటువంటి చదువుకు వచ్చి బంద్ చేసినటువంటి విద్యార్థులు ఓపెన్ స్కూలు ఇంటర్ గాని 10వ తరగతి గణి రాయవచ్చు అని తెలిపారు. బంద్ చేసిన వారికి పట్టుదల ఎక్కువ ఉంటుందని కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఐకెపి వివో ఏల ధర్నా.



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐకెపి వివోఏలు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ఐకెపి వివో ఎలా వేతన లను నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. చిన్నచిన్న కంపెనీలలో పని చేసేటువంటి కార్మికులకు 25 నుంచి 30 వేల వేతనం ఇస్తున్నారని కష్టపడి పని చేస్తూ ఐకెపి వివో ఏలు కు మాత్రం చాలీచాలని జీతాలు ఇవ్వడం దురాదృష్టకరమని సాయిలు తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర ఉద్యోగుల ధర్నా.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం ధర్నా నిర్వహించారు. జేఏసీ అధ్యక్షుడు శేషాద్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆమెని నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు శేషాద్రి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన మా బతుకులు మారడం లేదని ఆయన తెలిపారు సమగ్ర శిశు ఉద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ పద్మజ రానికి వినతిపత్రం సమర్పించారు.

# గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి ఆగస్టు 28 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం కె పి హెచ్ బి డివిజన్ 9వ ఫేస్ l శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి హోమం, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప మూలమంత్ర హోమములు, నిత్య హోమములు, పాలాభిషేకం అనంతరం పుష్పార్చన మరియు స్వామివారి శాంతి కల్యాణం నిర్వహించారని అత్యంత వైభవంగా జరుగుతున్న మహోత్సవంలో ప్రజలందరూ పాల్గొని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:ఈ నెల 07.08.2024 నాడు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి పి సి . నంబర్ . 1886 కుటుంబానికి అండగా ఉండటానికి జిల్లాలోని తోటి సిబ్బంది అంతా కలసి 80,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి .మరియు జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్. మహేందర్ చేతులమీదుగా అందియడం జరిగినది. బుధవారం జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి . మాట్లాడుతూ.. పోలీస్ శాఖ కుటుంబంలోని ఒకరిని కోల్పోయామని వారికి అన్నీ వెళలా అండగా ఉంటామనిం అన్నారు. అలాగే దుర్గాపతి గారికి శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. దుర్గాపతి ఉన్నతాదికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడని అతడి సేవలను ఈ సందర్భంగా కొనియాడినారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:ఈ నెల 07.08.2024 నాడు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి పి సి . నంబర్ . 1886 కుటుంబానికి అండగా ఉండటానికి జిల్లాలోని తోటి సిబ్బంది అంతా కలసి 80,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి .మరియు జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్. మహేందర్ చేతులమీదుగా అందియడం జరిగినది. బుధవారం జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి . మాట్లాడుతూ.. పోలీస్ శాఖ కుటుంబంలోని ఒకరిని కోల్పోయామని వారికి అన్నీ వెళలా అండగా ఉంటామనిం అన్నారు. అలాగే దుర్గాపతి గారికి శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. దుర్గాపతి ఉన్నతాదికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడని అతడి సేవలను ఈ సందర్భంగా కొనియాడినారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# మాధవ్‌బాగ్ క్లినిక్ ను ప్రారంభించిన - ఏం పి ఈటేల రాజేందర్,



కూకట్ పల్లి ఆగస్టు 28 (వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లి సర్కిల్ వసంత నగర్, ధర్మారెడ్డి కాలనీ ఫేస్ - 2 లో మాధవ్ బాగ్ క్లినిక్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు తో కలిసి ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆయుర్వేదం ఆయుష్షుని కాపాడి వృద్ధి చేసే వైద్యం, ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం వచ్చిన తరువాత ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. అలాంటి పద్ధతులను అనుసరిస్తూ మాధవ్‌బాగ్ క్లినిక్ గుండె జబ్బులకు చికిత్స చేయడానికి నమ్మదగిన ఎంపికగా స్థిరపడింది - జబ్బుపడిన హృదయాలను నయం చేయడమే కాకుండా వాటిని బలోపేతం చేసే చికిత్సలు అందించడం వారి గొప్పతనం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, కాలనీవాసులు, బిజెపి నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి ఆగస్టు 28(వాస్తవ తెలంగాణ ):కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో శ్రీ ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం ద్వితీయ వార్షిక మహోత్సవంలో పాల్గొన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓంకారేశ్వర శివాలయం ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యంగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి , ప్రభాకర్ పద్మశాలి , ఢ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి,గంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,బాల నర్సయ్య,దాకురి అక్కి రెడ్డి,తడకల రాజిరెడ్డి,మల్లేష్ యాదవ్,సంపత్ రెడ్డి,వావిళ్ల బుగ్గయ్య,రాజ నర్సింహ రెడ్డి,సాంబ శివుడు,మళ్ళీ కార్జున్,వినయ్,కర్ల తిరుపతి రెడ్డి,రమేష్ గుప్త,చంద్రయ్య,నర్సింహులు,రమేష్,శ్రీనివాస్ రెడ్డి,వడ్డెరూదగిరి,రవీందర్ రెడ్డి,వీరన్న,ఇంద్రసేనా రెడ్డి,దొడ్ల సాయి రెడ్డి,యాదగిరి,సుదర్శన్, లక్ష్మి నారాయణమేస్త్రి,రొండ్ల మహేందర్ రెడ్డి,స్వామి,శ్రీ కాంత్,రాజిరెడ్డి,సాయి బాబా,సోమ నరసయ్య,బాల శౌరి, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ కృషి చేస్తా....

-బీజేపీ ఓబీసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వెంగల మధుసూదన్..
-ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసినా వెంగాల మధుసూదన్...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గా నాగారం మున్సిపాలిటీ వెంగాల మధుసూదన్ నూ నియమిస్తూ రాష్ట్ర బీజేపీ ఓబీసీ అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు.మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నూ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన సందర్భంగా వెంగల మధుసూదన్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ నీ బలపరచి, రాష్ట్ర బడుగు బలహీన వర్గాల నూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వెంగళ మధుసూదన్ మాట్లాడుతూ.రాష్ట్ర బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కీ కృషి చేస్తూ వారిని రాజకీయంగా, ఆర్థికంగా వారి అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. అలాగే పార్టీనీ పటిష్టపరిచి సంస్థాగతంగా బలపరచడానికి తోడ్పడుతనాని వెంగళ మధుసూదన్ అన్నారు.



# క్వారీలో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి ....



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. మాసాయిపేట గ్రామానికి చెందిన డప్పు నవీన్, నెల్లూరు రాము అనే ఇద్దరు యువకులు మంగళవారం తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని ఒక క్వారీ గుంతలో నీటిలో స్నానానికి వెళ్లారు. అయితే ఇద్దరు యువకులు గల్లంతు కాగా అతనితో పాటు ఉన్న మరో యువకుడు ప్రాణాలతో బయటపడ్డారు. గ్రామానికి చేరుకొని విషయం కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాలను గజ ఈత గల సహాయంతో గాలింపులు చేపట్టగా ఇద్దరి యువకుల మృతదేహాలు లభించాయి ఇద్దరి యువకుల మృతితో కుటుంబ సభ్యుల రొదనాలు మిన్నంటాయి , గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# గణేష్ మండపాలకు పోలీస్ తప్పనిసరిలి

-డిఎస్పి సోమ వెంకట్ రెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : గణేష్ మండపం పెట్టాలంటే తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి బుధవారం రోజున మీడియాతో తెలిపారు.తూప్రాన్ సబ్ డివిజన్లోని అన్ని మండలాలలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు.ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు https://www.tspolice.gov.in సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు.2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని,రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం తీసుకోవాలని సూచించారు. తూప్రాన్ డివిజన్ వారి వారి పరిది పోలీస్ స్టేషన్ లో , తూప్రాన్ మండలనికి చెందినవారు ఎస్ఐ శివానందం వద్ద నుండిూచారం తీసుకోగలరన్నారు.గణేశుడిని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు 1.పోలీస్ పర్మిషన్ తప్పనిసరి,2. కరెంట్ కనెక్షన్ కోసం డీడీ అవసరం,విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి,3.మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు,కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనారి ఇవ్వాలన్నారు.4.డీజేలకు అనుమతి లేదు.5.రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి. 6. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు.7. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని,8. పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి,9. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి,10. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలుఏర్పాటుచేస్తే బాగుంటుంది. శాంతియుత వాతావరణంలోపండుగ జరుపుకోవాలని, మండలంలోని యువజన సంఘాలు,యువకులు,పెద్దలు పోలీసు వారికి సహకరించాలని, తూప్రాన్ మండల ప్రజలకు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సిఐ రంగకృష్ణ,ఎస్ఐ శివానందం లు సూచించారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసిన పి ఆర్ టి యు టి నూతన కార్యవర్గం



కూకట్ పల్లి ఆగస్టు 28 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పి ఆర్ టీ యు సి సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పిట్రోని కలిశారు. కలిసిన వారిలో జిల్లా సంఘం నూతన అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి , కూకట్ పల్లి మండల అధ్యక్షులు వెంకట్ నేతృత్వంలో జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కాలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు జె.నరేందర్ గౌడ్ మల్లికార్జున రావు, మహిళా అసోసియేట్ అధ్యక్షులు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు: జెపిర్ విట్టల్, చెన్నయ్య, శ్రీనివాస్ బాబు, జి.రఘునాథ్ రెడ్డి, వెంకటయ్య, మహిళా ఉపాధ్యక్షులు చైతన్య, కార్యదర్శులు, పి. రవీందర్ రెడ్డి, ఆకుల సత్యం, వి. వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి, టి. ప్రదీప్ సింగ్, మహిళా కార్యదర్శి షేక్ నశీర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు.





మండలంలోని బుధరావుపేట గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు నారగొని పరమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు చిర్ర క్రాంతిగౌడ్, కరొబార్ మమునూరి మహేష్ గౌడ్, కోశాధికారి మోడెం ఎల్లాగౌడ్, కార్యదర్శి వల్లపుదాసు తిరుపతి గౌడ్, సంఘం సభ్యులు మురళి గౌడ్, రాజు గౌడ్,యాదగిరిగౌడ్,గిరగని నర్సయ్యగౌడ్, బత్తిని కృష్ణగౌడ్, కేశవులుగౌడ్ రామయ్యగౌడ్ వెంకటేశంగౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేందర్ గౌడ్, నాగేష్ గౌడ్, సాంబయ్యగౌడ్, రామచంద్రుగౌడ్, మోహన్ గౌడ్, వెంకన్నగౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీశేలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# నేడే మండల స్థాయి స్కూల్ గేమ్స్. ఎంపికలు

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో 68వ ఎస్ జి ఎఫ్ ఐ ధరూర్ మండల స్థాయి కబడ్డీ ,ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీల ఎంపికలు ఈనెల 29న ధరూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఆవరణం లో నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ సురేష్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలలో ధరూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ గురుకుల ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని తెలియజేశారు ఈ పోటీలు అండర్ 14 బాల బాలికలు అండర్ 17 బాలబాలికలకు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు 29వ తేదీ ఉదయం 9:30 లోపు ధరూర్ జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్స్ లో రిపోర్ట్ చేయాలన్నారు ధరూర్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా విద్యార్థులు పాల్గొన విధంగా చూడాలని అలాగే మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు తెలిపారు పూర్తి వివరాలకు మండల కన్వీనర్ వి శ్రీనివాసుల నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు 9441590842. 8639385607

# బైకును ఢీ కొట్టినకారు.. వ్యక్తి అక్కడక్కడే మృతి



మండలం ఇల్లంద గ్రామ శివారు లో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైక్ ను కారు ఢీకొనడంతో బిల్యా నాయక్ అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు. మండలం కుమ్మరిగూడెం తండా గ్రామానికి చెందిన భూక్యా బిల్యా నాయక్ గా గుర్తించి మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వర్ధన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేట్ కంపెనీకి పట్టగా మారిన ప్రభుత్వ భూమి...

-కుంటలోకి కంపెనీ కలుషిత వ్యర్థాలతో.. మృత్యు వాత పడుతున్న మూగా జీవలు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సిద్దిపేట జిల్లా ములుగు కొత్తరీరు గ్రామ పరిధిలోని గుం10వాని కుంట సర్వే నంబర్ 290 లొని 9-22ఎకరాల పభ్రుత్వ భూమి గత పభ్రుత్వంలోని దరణి తప్పిదాల వలన కొందరి స్వర్ధల కొరకు ప్రభుత్వ భూమి నీ ఒక పట్రివేట్ కంపెనీ పేరుగా చూపిస్తుందని దానిని వెంటనే తొలగించాలని, అక్కడ ఉన్న మరో డెలివరి కంపెనీ నుండి వచ్చే కలుషిత నీటిని కుంట లోకి వదలడం ద్వారా ఆ నీటిని తాగుతున్న పశువులు మరియు నీటిలోని చేపలు మ్రుత్యువాత పడుతున్నయని గ్రామస్తులు వాపోయారు , జిల్లా అధికారులు తక్షణమే స్పందించి దీని పై చట్ట శాఖ పరమైన చర్యలు తీసుకుని పభ్రుత్వ భూమిని రక్షించాలని బుదవారం రోజున సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కు , మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు లకు వినతిపత్రం అందజేశారు, ఎంపీని కలిసిన వారిలో రజినీకాంత్, సతీష్, అరుణ్,పస్రాద్ , శివ కుమార్, నవీన్, నరేష్ గ్రామస్తుల నాయకులు యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇవ్వండి

-ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి
-మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నేతలు



వాస్తవ తెలంగాణ న్యూస్:అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలిచ్చి గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకిచ్చిన హామీని నెరవేర్చాలని పలువురు జర్నలిస్టు నేతలు ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి. ఆనందం తదితరులు బుధవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పై మంత్రితో చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ సమస్య జఠిలంగా ఉందని అధ్యక్షుడు మామిడి సోమయ్య మంత్రితో అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న కొంత మంది జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లస్థలాలు ఇచ్చిందని, ఆ తర్వాత ప్రభుత్వాలు ఇవ్వలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల అధికారంలో వున్న టీఆర్ ఎస్, బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చి గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో సొసైటీ ప్రతినిధులు సీతారామచందర్ రావు,సీహెచ్ వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళా జర్నలిస్టులు పి.నాగవాణి,పుష్పలత తదితరులున్నారు.

**జీవో ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు- మంత్రి శ్రీధర్ బాబు**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రత్యేక జీవో రావాలని, ప్రభుత్వం ఆ ప్రయత్నం చేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. సచివాలయంలో ఆయనను కలిసిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా కాలంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని, జర్నలిస్టుల సమస్యల విషయంలో ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం చేస్తారని, అందుకు తనవంతు కృషి కూడా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

# తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి....

-జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి.



:బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు క్రీడల్లో రాణిస్తున్న తమ పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి .తెలిపారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన మెదక్ జిల్లా పోలీస్ శాఖ హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హెూం గార్డ్ వర ప్రసాద్ కుమారుడు జె. సురజ్ ని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి . అభినందించారు. ఈ నెల 04.08.2024 నాడు జాతీయ స్థాయి కరాటగ & కుంఫు ఛాంపియన్ షిప్ -2024 హైదరాబాద్ లో నిర్వహించిన ఈ పోటీల్లో స్వర్ణ పతాకం సాధించారు. ఈ సందర్భంగా పతకం గెలిచిన జె. సురజ్ ని అభినందించారు. అలాగే క్రీడల్లో రాణించే వారికి ఉన్నత విద్య అభ్యసించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం సులభమవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు ఎస్.పి.ఎస్. మహేందర్ ,మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి , ఆర్.ఎస్.ఐ .నరేష్ పాల్గొన్నారు.

# మారుతున్న జీవనశైలి కి అనుగుణంగా మెరుగైన వైద్య సదుపాయాల ఏర్పాటు

-చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదం
-ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడానికి చర్యలు
-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
-వైద్య రంగం లో పలు సంస్కరణలు తీసుకు వస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు
-ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్





పూతలపట్టు ( గరుడ దాత్రి) మారుతున్న జీవన శైలిని బట్టి ప్రజలకుమెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం యాదమరి మండలంలో నూతనంగా రూ ఒక కోటి 46 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు శాసనసభ్యులు కే.మురళి మోహన్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వంకృషిచేస్తున్నదన్నారు. గతంలో పట్టణ ప్రాంతాలలో మాత్రమే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉండేవారని, ప్రస్తుతం మారుతున్న జీవన శైలి తో దేశవ్యాప్తంగా పట్టణాలు,నగరాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం మధుమేహానికి,కంటి సమస్యకు గురౌతున్నారన్నారు. మధుమేహం ప్రాణాంతక వ్యాధి కాకపోయినా నిర్లక్ష్యం చేయరాదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా చికిత్స పొందాలని అన్నారు. కంటి శుక్లాలు, ఇతర సమస్యలకు వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం తద్వారా దేశం బాగుంటుందన్నారు. యాదమరి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన పి హెచ్ సి లో వైద్యులు,పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని,ప్రజలు వినియోగించుకోవాలని,రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో జిల్లా ప్రధాన ఆసుపత్రికి రావాలసిన అవసరం లేకుండా వైద్య సదుపాయాలు పొందవచ్చునన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్మాట్లాడుతూ నియోజకవర్గంలో యాదమరి మండలంలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో రూ ఒక కోటి 46 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అధిక శాతం బి పి, షుగర్ తో బాధపడు తున్నారని, ఆశాలు, ఏ ఎన్ ఎం ల వద్ద వీటికి మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని, అవసరమైన వారు తీసుకుని వాడాలన్నారు. గ్రోత్ హెల్త్ యూనిట్ ల కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ.4 కోట్లు మంజూరు చేసిందని, వీటితో ఎంఆర్ఐ, సిటి స్కాన్ లు అందుబాటులోకి రావడం జరుగుతుందని, వీటిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఎమ్మెల్యే ఎంఎల్ఏ మురళి మోహన్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, నియోజకవర్గంలో యాదమరి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించుకుని అభివృద్ధికి తొలి అడుగు వేశామన్నారు. త్వరలో రోడ్డు నిర్మాణాల మంజూరుకు కృషి చేసి పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, వైద్య రంగం అభివృద్ధికి భారత ప్రధాని నరేంద్ర మోడి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో కలసి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. నియోజకవర్గంలో అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య బృందం మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించాలన్నారు సకాలంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించాడు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ డాక్టర్ ప్రభావతి దేవి,ఆర్ %ఉ% బి ఎస్ఈ ఉమా మహేశ్వర్ రెడ్డి,అదనపు డిఎం & హెచ్ఓ వెంకటప్రసాద్, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, తహసిల్దార్ పార్థసారధి,చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సి ఆర్ రాజన్.మండల కన్వీనర్ మొరార్చి యాదవ్ మండల మహిళా అధ్యక్షులు చిత్రానాయుడుడాక్టర్ సురేఖ నాయకులు అమర్నాథ్ నాయుడు సుభాష్ నాయుడు మండల అధికారులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణం.. చూసిన కనులదే భాగ్యం

-సిద్ధల వెంకటరమణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
-పరవశించిన భక్త జనం
-భక్తులతో నిండిన అంగళ్ళు మల్లయ్యకొండ





కురబలకో (గరుడ దాత్రి) అంగళ్లు మల్లయ్య కొండ బుధవారం భక్తులతో కళకళలాడింది. శ్రీవల్లి, దేవసేన, సుబ్రమణ్యం స్వామి కళ్యానోత్సవం వేడుకగా సాగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పరవశించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగళ్లుకు చెందిన సిద్దల వెంకట్రమణారెడ్డి, రోహిణి దేవి (చిట్టెమ్మ) దంపతులు కార్య నిర్వాహకులుగా ఈ వేడుకలు వేద మంత్రాల నడుమ కన్నుల పండగలా సాగాయి. అభిషేకం, కర్పూర హారతి హెూమం నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆహుతులను అలరించింది. శ్రీవల్లి దేవసేన సుబ్రమణ్యం స్వామి కళ్యాణం చూసిన వారి అభిష్టాలు నెరవేరుతాయని వేదపండితులు పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి, సిద్ధల రాజు, సుజాత, వాసు దంపతులు, మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీ పద్మావతమ్మ. మొలక గోపాల్ రెడ్డి. రామక్రిష్ణారెడ్డి. శ్రీనివాసులరెడ్డి, సిద్ధల సాంబశివారెడ్డి, శెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గల్లా అరుణకుమారి స్వగృహం నందు ఘనంగా హీరో సుమన్ జన్మదిన వేడుకలు



రేణిగుంట గరుడ ధాత్రి న్యూస్:సుప్రసిద్ధ నటుడు తెలుగు సినిమా హీరో సుమన్ తల్వార్ జన్మదిన సందర్భంగా తిరుపతి సమీపంలోని కరకంబాడి నందు గల శ్రీమతి గల్లా అరుణ కుమారి స్వగృహం నందు అమర రాజా ఫౌండర్ చైర్మన్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడు మాజీ మంత్రివర్యులు శ్రీమతి గల్లా అరుణ కుమారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, అనంతరం శ్రీ గల్లా రామచంద్ర నాయుడు శ్రీమతి గల్లా అరుణ కుమారి దృశ్యాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అమర రాజా సంస్థ ఉద్యోగులు సుమన్ అభిమానులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ నిర్మాణ భూమి పూజకు విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



తవణంపల్లి ఆగస్టు 28 గరుడథా త్రి న్యూస్ మండలం,లొ మిట్టపల్లె గ్రామంలో శ్రీ కలియుగ శ్రీవేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయానికి విచ్చేసినపూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళి మోహన్ కు మిట్టపల్లె గ్రామస్తులు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు, అనంతరం ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నూతన ఆలయ నిర్మాణంకు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఏ ఆ కలియుగ దైవ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఈ గ్రామానికి ఎల్లవేళలా ఆయన ఆశీర్వాదం అందరికీ కలగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా సాక్షి రిపోర్టర్ జగన్నాథం ఐ న్యూస్ రిపోర్టర్ జీవన్ రెడ్డి



తవణంపల్లి ఆగస్ట్ 28 చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే CCనూతన కార్యవర్గం ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెం బర్లు గ ఇనామినేషన్.గ సాక్షి రిపోర్టర్ జగన్నాథం.. ఐ న్యూస్ రిపోర్టర్ జీవన్ రెడ్డి. ఎన్నికయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక కాబడి నందుకు సహాయ సహకారాలు అందించిన పత్రిక విలేకరుల ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తమ వంతు సాయి శక్తులకృషి చేస్తామని కృతజ్ఞతలు తెలియజేశారు

## ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా సాక్షి రిపోర్టర్ జగన్నాథం ఐ న్యూస్ రిపోర్టర్ జీవన్ రెడ్డి



తవణంపల్లి ఆగస్ట్ 28 చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే CCనూతన కార్యవర్గం ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెం బర్లు గ ఇనామినేషన్.గ తవణంపల్లి మండలానికి చెందిన ప్రింట్ పత్రిక.సాక్షి రిపోర్టర్ జగన్నాథం.. ఐ న్యూస్ రిపోర్టర్ జీవన్ రెడ్డి. ఎన్నికయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక కాబడి నందుకు సహాయ సహకారాలు అందించిన పత్రిక విలేకరుల ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తమ వంతు సాయి శక్తులకృషి చేస్తామని కృతజ్ఞతలు తెలియజేశారు

## పలమనేరు సబ్ డివిజన్ డి.ఎస్.పి.గా బాధ్యతలు స్వీకరించిన డేగల ప్రభాకర్



బైరెడ్డిపల్లి గరుడదాత్రి ఆగస్టు28:పలమనేరు సబ్ డివిజన్ డి.ఎస్.పి.గాడేగల ప్రభాకర్ బుధవారం డి.ఎస్.పి.కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సాధారణ డిఎస్పీల బదిలీలో భాగంగా రాజమండ్రి ఎస్.బి.లో డి.ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న డిఎస్పి డేగల ప్రభాకర్ పలమనేరు సబ్ డివిజన్ డిఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది డి.ఎస్.పి.ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి కి అండగా

-కోనేటి ఆదిమూలం అన్న గారు సత్యవేడు శాసనసభ్యులు

కెవిబి పురం గ్రామ కమిటీ అధ్యక్షులు పరంధామ రెడ్డి గారి కుమారుడు పెళ్లి అయిన సందర్భంగా విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్న సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం అన్న గారు కెవిబి పుర మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు గారు తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి గారు సీనియర్ నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి సర్పంచ్ బాలాజీ గారు మాజీ సర్పంచ్ లు చెంగారెడ్డి వెంకటేష్ బాలకృష్ణమరాజు సుకుమార్ ఆర్ముగం బాబు కుమార్ రెడ్డి గోపి రెడ్డి గుణశేఖర్ మనోహర్ బాబు జనార్ధన్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత రైతులు అభిమానులు పాల్గొన్నారు



# స్వలాభం కోసమే కొందరు జయచంద్ర రెడ్డిపై దుష్ప్రచారాలు



తంబళ్లపల్లె: స్వలాభం కోసం కొందరు టీడీపీ మండల కన్వీనర్లు, నాయకులు తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డిపై దుష్ప్రచారాలు చేస్తున్నారని బి. కొత్తకోట టీడీపీ నాయకులు మండిపడ్డారు.నిత్యం ప్రజల మద్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జయచంద్ర రెడ్డిపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. బుధవారం బి.కొత్తకోట పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ.జయచంద్ర రెడ్డిపై బురద జల్లేందుకే.. తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని నాయకత్వాన్ని అస్థిరపరచాలి అన్న దురుద్దేశ్యంతో పెద్దిరెడ్డి ఫ్యామిలీ వేసిన స్కెచ్ కు అనుగుణంగా కొందరు నాయకులు పనిచేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు.కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మీద బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుమని, సీనియర్ నాయకులు మని చెప్పుకునే కొంతమంది పెద్దిరెడ్డి ఫ్యామిలీ పాలేగాళ్ళు టీడీపీ మండల అధ్యక్షులుగా ఉన్న వ్యక్తులు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయకుండా వైసీపీ వారితో రహస్య రాజకీయ సన్నిహితాన్ని పెంచుకొని వారు చెప్పినట్టు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అధినేత,నాయుకులపై దాడులు.. కేసు ప్రాజెక్టుల సందర్శనలో నియోజకవర్గంలోని అంగళ్ళులో పర్యటించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కాన్వాయ్ మీద దాడి చేసి అనేక టిడిపి నాయకుల వాహనాలను ధ్వంసం చేశారన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు సహా అనేకమంది నిజాయితీ కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించారన్నారు. అటువంటి భయంకరమైన పరిస్థితులలో నియోజకవర్గంలో ఎక్కడ గాని జెండా కట్టే పరిస్థితి కూడా లేదు. తెలుగుదేశం కార్యకర్తలమని ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి లేదు దానికి అందరికి కారణం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కి లొంగిన కొంతమంది తెలుగుదేశం పార్టీ గొప్ప నాయకులు అన్నారు.అయితే అప్పటి ఇంచార్జ్ శంకర్ యాదవ్ పైన గాని ఈరోజు మండలం నాయకులు మండల అధ్యక్షులు అని చెప్పుకుంటున్న వారి పైన గాని ఎక్కడైనా కేసులు ఉన్నాయా..? అని ప్రశ్నించారు.కారణం వైసీపీ నాయకులతో,ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డితో లోపాయి గారి ఒప్పందం కుదుర్చుకోవడం వల్లనే అని ఆరోపించారు.ఈ నాటకాలు ఎక్కడ బయటపడతాయని ఉద్దేశంతో తన పదవులు ఎక్కడ ఊడుతాయోనని భయంతో అధిష్టానం దగ్గర ప్రజలందరికీ అండగా ఉన్నటువంటి జయ చంద్ర రెడ్డి పై ఫిర్యాదు చేసేందుకు విజయవాడ కెళ్ళి నాటకాలు ఆడుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి.. ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి విదేశాల్లో పారిశ్రామికవేత్తగా వ్యాపారాలు చేసుకుంటున్న దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్ని రంగాల్లో వెనుకబడిన తన సొంత నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ప్రజల సమస్యలు తీరుస్తూ సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చాడన్నారు. సేవా కార్యక్రమాలతోహా రాజకీయ ఆరంగ్రేటం చేసి తొలి ప్రయత్నం లోనే అధినేత చంద్రబాబు మనసు గెలుచుకొని తంబళ్లపల్లి కూటమి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని చేజిక్కించుకున్నాడు. దీన్ని జీర్ణించుకొని కొందరు మాజీ ఎమ్మెల్యేలు లు జయ చంద్రారెడ్డికి టికెట్టు రాకుండా బీఫామ్ బీ ఫారం ఇవ్వకుండా అడ్డుపడ్డారన్నారు.అయినప్పటికీ అందరినీ కలుపుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్లిన జయచంద్ర రెడ్డిపై.. ప్రచారంలో కూడా మమ్మల్ని పట్టించుకోలేదని కొందరు పార్టీ మండల అధ్యక్షులు అధినేత దృష్టికి తీసుకువెళ్లారన్నారు.అయితేహా అధినేత ఆదేశాలతో అభ్యర్థిగా ఉన్న జయచంద్రా రెడ్డి పార్టీ ప్రజా బాధ్యతలను పూర్తిగా మండల అధ్యక్షులకు నాయకులకు అప్పజెప్పి నాడు తప్పు చేసారన్నారు.తంబళ్లపల్లిలో టీడీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమన్నారు. ఓడినా.. గెలిచినా ప్రజల మద్యే.. హౌఎన్నికల్లో ఓడిపోయిన టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డి నాటి నుంచి నేటి వరకూ నిత్యం ప్రజల మద్య ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార దిశగా కృషిచేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. త్వరలో నియోజకవర్గాల ఇంచార్జిలను ఖరారు చేస్తున్నారన్న సమాచారం అందుకున్న తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన కొందరు టీడీపీ మండలాధ్యక్షులు, నాయకులు మంగళవారం విజయవాడ వెళ్లి దాసరిపల్లి జయచంద్ర రెడ్డిపై అదిష్టాణానికి ఫిర్యాదు చేసారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన మాతృ గడ్డ అభివృద్ధి, రైతులు, ప్రజల సంక్షేమం కోసం తన వ్యాపారాలను సైతం పక్కన పెట్టి అహర్నిశలు తపిస్తున్న జయచంద్ర రెడ్డిపై పిర్యాదు చేసిన వారిపై అదిష్టానం విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదిష్టాణానికి తెలిసేలా ప్రజలే వారికి బుద్ధి చెప్పాలి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న టీడీపీ ఇంచార్జి జయచంద్ర రెడ్డిపై ఫిర్యాదులు చేస్తున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. మాకు జయ చంద్రారెడ్డినే ఇక్కడ ఇన్చార్జిగా కొనసాగించాలని.. ఆయన నాయకత్వంలోనే మేము పని చేస్తామని అన్నారు. నీతి నిజాయితీకి నిస్వార్థ రాజకీయానికి మారుపేరైన జయచంద్ర రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి జై టీడీపీ.. జై చంద్రబాబు.. జై పవన్అం కళ్యాణ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జయ చంద్రారెడ్డి నాయకత్వానికి సంఘీభావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంజి మోహన్, చావడి కిట్టన్న, మదర్ సాబ్, మగ్గాల రవీంద్ర,ఉలవలవారిపల్లి విశ్వనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు, నరసింహనాయుడు,బాలచంద్ర మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి,పట్టా చంద్రమోహన్ రెడ్డి,తిట్టు మారెప్ప, గుంటి కుమార్, నరసింహారెడ్డి, ఆర్ విజయ్, బేరింగ్ సుబ్బన్న, రాయల్ వెంకట శేఖర్ రెడ్డి,వెంకటరమణ నాయుడు,జి.సుధాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి, సంకు రామచంద్ర,రంగనాథ యాదవ్, దేరంగుల ఓబులేసు, ఆది,రవి,వెంకటరమణ,సూరి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, ధన శేఖర్, దొరస్వామి రెడ్డి,విజయ్, దయ్యాలపల్లి అమర్నాథ్ రెడ్డి,ప్రభాకర్, కార్తీక్, బిజెపి గోపి చౌడప్ప, జలుబు వారి పల్లి రామానుజులు, సురేష్ కుమార్ నాయుడు, ఆదినారాయణ, శ్రీనివాసులు,సుధాకర్ రెడ్డి తదితర కూటమి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హ్యాకథాన్ సృజనకు వేదిక



కురబలకోట ( గరుడ ధాత్రి):మదనపల్లె ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ – ఏ ఐ (AI) హ్యాకథాన్ ను నిర్వహించారు. విద్యార్థులలో ఆవిష్కరణలు మరియు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో జరిగిన ఈ కార్యక్రమం లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. పరిశ్రమ భాగస్వాములు మరియు అధ్యాపకులు అందించిన వాస్తవ–ప్రపంచ సమస్యలపై పని చేయడం ద్వారా విద్యార్థులు వారి సాంకేతిక సామర్థ్యాలను మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి హ్యాకథాన్ ఒక వేదిక అని వైస్ ప్రిన్సిపాల్ అకాడెమిక్స్ రామనాథన్ అన్నారు. విద్యావిషయక జ్ఞానం మరియు పరిశ్రమ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు నూతన ఆవిష్కర్తలు ప్రోత్సహించడంలో ఇలాంటి హ్యాకథాన్‌లు చాలా అవసరం అని అన్నారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ మరియు ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ (IoT)తో సహా పలు డొమైన్‌లలో హ్యాకథాన్‌సవాళ్లను పరిష్కరించడానికి 25 బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి అని విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్ అన్నారు. సంక్లిష్ట సమస్యలకు వినూత్న రీతి లో విద్యార్థులు పరిష్కారాలను అందించారని ఆయన అన్నారు. హ్యాకథాన్‌ను ఒక చిరస్మరణీయ అనుభవంగామార్చిన భాగస్వాములు, మార్గదర్శకులు మరియు నిర్వాహకులందరి ప్రయత్నాలను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్లు డాక్టర్ హేమలత, షాహీద్ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంనిత్య అన్నదానంకు రూ.1,00,116లు విరాళం.

కాణిపాకం ( గరుడ దాద్రి) కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదానంకు గురువారం నంద్యాలకు చెందిన దాతలు గూడా లక్ష్మి ,ఈశ్వరమ్మ రూ.1,00,116లు విరాళంను ఆలయ ఈవో వాణికి అందించారు. వీరికి ఆలయ సిబ్బంది ప్రత్యేక దర్శనం కల్పించి ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి పర్యవేక్షకులు శ్రీధర్ బాబు,కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో బరువు తగ్గొచ్చు..?



ప్రస్తుతం పెరుగుతున్న బరువు, ఊబకాయం చాలా మందికి సమస్యగా మారుతోంది. దీని వల్ల అనేక ఇతర వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది. ఊబకాయం నుండి బయటపడటానికి ప్రజలు వ్యాయామం, డైటింగ్‌ను ఆశ్రయిస్తారు. కానీ భారీ వ్యాయామం, డైటింగ్ రెండూ చేయడం అందరికీ సులభం కాదు. ఇటువంటి పరిస్థితిలో మీరు బరువు తగ్గడానికి ఈ 5 యోగాసనాలను చేయవచ్చు. బరువు తగ్గడానికి, భారీ వ్యాయామం చేయడానికి బదులుగా మీరు ధనురాసనం చేయవచ్చు. దీంతో పొట్ట కండరాలు రిలాక్స్ అవుతాయి. ధనురాసనం చేయడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

క్రమం తప్పకుండా ఈ యోగా చేస్తే బరువు తగ్గవచ్చు. ఇది చేయుటకు శరీరాన్ని విల్లు ఆకారంలో చేయాల్సి ఉంటుంది. త్రికోణాసనం చేయడం బరువు తగ్గడానికి కూడా మేలు చేస్తుంది. ఇలా చేయడం వల్ల పొట్ట, నడుము, తొడల కొవ్వును తగ్గించుకోవచ్చు. ఇది జీర్ణక్రియకు కూడా మంచిది. మీరు దీన్ని సులభంగా చేయవచ్చు. సూర్య నమస్కారంలో అనేక యోగ భంగిమలు ఉన్నాయి. ఇలా చేయడం వల్ల శరీరం మొత్తం చురుకుగా ఉంటుంది. కేలరీలను బర్న్ చేయడానికి, బరువు తగ్గడానికి సూర్య నమస్కారం చేయడం ఉత్తమం. ఇది జీర్ణక్రియకు కూడా మంచిది. కుంభకాసనం చేయడం వల్ల పొట్టపై పేరుకుపోయిన కొవ్వు తగ్గుతుంది. ఇది ప్లాంక్ పోజ్. దీన్ని చేయడానికి యోగా చాపపై మీ కడుపుపై ??పడుకోండి. దీని తరువాత కాలి, అరచేతులపై పైకి లేపండి. ముఖాన్ని క్రిందికి ఉంచండి. ఈ స్థితిలో కొంతకాలం ఉండండి. అప్పుడు మీ కడుపు మీద పడుకోండి. బొడ్డు కొవ్వు తగ్గడానికి ఉష్ట్రాసనం చేయడం మంచిది. ఇది శరీరం ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది. బరువును సులభంగా తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి ఈ యోగా చేస్తున్నప్పుడు మీరు అనేక విషయాలను గుర్తుంచుకోవాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగి చురుగ్గా ఉండండి.

# బాదం పప్పును ఎలా తినాలి ?

డ్రై ఫ్రూట్స్ లో ఒకటైన బాదంపప్పు గురించి మనందరికీ తెలిసిందే.



బాదంపప్పు వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిలో ఎక్కువ మొత్తంలో విటమిన్లు ఖనిజాలు ఫైబర్ లభిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఈ బాదంపప్పుని ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే చాలామందికి బాధ పప్పును తినేటప్పుడు తొక్కతో పాటు తినాలా, లేకుంటే తొక్క లేకుండా తినాలా అన్న సందేహం కలుగుతూ ఉంటుంది. మరి ఈ విషయం గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ముందుగా బాదంను తొక్కతో పాటు తినడం వల్ల కలిగే లాభాల విషయానికి వస్తే.. చాలామంది బాదం పై తొక్కను తీసివేసి విత్తన భాగాన్ని మాత్రమే తింటారు. కానీ బాదం పై తొక్క కూడా అనేక పోషకాలతో నిండి ఉంటుంది. బాదం పై తొక్కలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా అధికంగా ఉంటాయి. అలాగే బాదం పై తొక్కలో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అదేవిధంగా రక్తపోటును కూడా నియంత్రిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ను కూడా తగ్గిస్తాయి. అలాగే బాదం పై తొక్కలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం సమస్యను కూడా తగ్గిస్తుంది. బాదం పై తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని స్వేచ్ఛా రాశుల నుంచి రక్షిస్తాయి. ముడతలు, చర్మం వృద్ధాప్యం వంటి సమస్యలను నిరోధిస్తాయి. ఇక తొక్క లేకుండా బాదం తినడం వల్ల కలిగే ప్రయోజనాల విషయానికి వస్తే.. బాదం పప్పు పై తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం నివారిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అలాగే బాదం పప్పు పై తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను నష్టం నుంచి రక్షిస్తాయి, వ్యాధులను నిరోధిస్తాయి. అలాగే ఇందులో విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. ఇది జుట్టు అలాగే చర్మం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బాదం పప్పు పై తొక్కలో మెగ్నీషియం, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి, నరాల ఆరోగ్యానికి శరీరంలోని వివిధ రకాల ప్రక్రియలకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# ప్రతి రోజు పెరుగన్నం తింటున్నారా..!



మరో చాలామందికి భోజనం చేసేటప్పుడు చివరిలో పెరుగుతో పాటు పెరుగన్నం తినడం అలవాటు. చాలామందికి రోజులో కనీసం ఒక్కసారైనా పెరుగన్నం తినందే కనీసం భోజనం చేసినట్టు కూడా ఉండదు. అందుకే ప్రతి ఒక్కరూ రాత్రి పూట లేదంటే మధ్యాహ్నం సమయంలో భోజనం చేసేటప్పుడు చివర్లో పెరుగన్నం కచ్చితంగా తింటూ ఉంటారు. అయితే మరి పెరుగన్నం ను ప్రతిరోజు తీసుకుంటే ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

పెరుగు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. పెరుగు తరుచుగా తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చని చెబుతున్నారు. పెరుగన్నం ప్రతిరోజు తీసుకోవడం వల్ల మలబద్ధకం పొట్ట సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు అని చెబుతున్నారు. ఇందులో ఉండే కొన్ని మూలకాలు గుండెను ఆరోగ్యంగా చేసేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయట. అంతేకాకుండా మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తాయని చెబుతున్నారు. ఇవే కాకుండా ఇతర అనారోగ్య సమస్యల నుంచి కూడా విముక్తి కలిగిస్తుందని చెబుతున్నారు. అలాగే పెరుగులో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా పెరుగు అన్నం తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుందని చెబుతున్నారు. అదేవిధంగా పెరుగులో ఉండే ప్రోటీన్లు, విటమిన్లు రోగ నిరోధక శక్తిని పెంచి, అనారోగ్యాల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

# నాన్‌వెజ్ నెల రోజుల పాటు మానేస్తే




కొందరికి ముక్క లేనిదే ముద్ద దిగదు. వెజ్ ఫుడ్ కంటే నాన్ వెజ్‌కే ఎక్కువ ఇష్టం చూపిస్తారు. కొంతమంది దేవుడి మీద భక్తితో కొన్ని వారాలు తినరు. కానీ ఈరోజుల్లో చాలామంది వారాలతో సంబంధం లేకుండా ప్రతి రోజూ నాన్ వెజ్ తింటున్నారు. వెజ్ కర్రీలు అయితే పొద్దున్న వండిన కూర మళ్లీ వండితే.. రోజూ ఇదేనా అని తినడం మానేస్తారు. కొందరైతే గొడవ కూడా పెట్టుకుంటారు. అదే నాన్ వెజ్‌ను రోజూ పెట్టినా బోర్ కొట్టదు. మూడు పూటలు పెట్టిన నాన్ వెజ్ తింటారు. అయితే ఇందులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ మితంగా మాత్రమే తినాలి. లేకపోతే అనారోగ్య సమస్యలు తప్పవు. అయితే నాన్ వెజ్ తినే వాళ్లతో పోలిస్తే.. తినని వాళ్లలో చాలా మార్పులు మనం గమనించవచ్చు. కనీసం ఒక నెల రోజుల పాటు నాన్ వెజ్ తినకుండా ఉండండి. అప్పుడు ఫలితం మీరే చూస్తారు. మొదట్లో కష్టమైన నెల రోజుల పాటు నాన్ వెజ్ తినకుండా ఉండండి. నాన్ వెజ్‌కి బదులు ఆకు కూరలు, తాజా కూరగాయలు, సోయా బీన్స్, ఫైబర్ ఉండే పదార్థాలను ఎక్కువగా తీసుకోండి. ఇందులోని పోషకాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అలాగే మలబద్ధకం, ఫైల్స్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అలాగే మొక్కలకు సంబంధించిన ఆహారాల్లో కెలరీలు తక్కువగా ఉంటాయి. దీనివల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. మాంసాహారాల్లో సాచురేటెడ్, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. నాన్ వెజ్ తినే వాళ్లతో పోలిస్తే.. తినని వాళ్ల స్కిన్ చాలా కాంతిమంతంగా ఉంటుంది. వెజ్ ఎక్కువగా తినడం వల్ల ఒత్తిడి, మానసిక ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. మాంసాహారం వల్ల కొందరికి శరీరంలో వాపు ఏర్పడుతుంది. అలాగే పెద్ద పేగు, రొమ్ము క్యాన్సర్లు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శాకాహారంలో కాల్షియం, ప్రొటీన్, ఐరన్, విటమిన్లు, ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అందుతాయి. అలాగే కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. నాన్ వెజ్ మానేసి అన్ని రకాల కూరగాయలు, తాజా పండ్లు తినాలి. వెజ్ తినడం వల్ల రక్తపోటు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అలాగే జీర్ణ క్రియ కూడా సక్రమంగా పనిచేస్తుంది. అలాగే టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కూడా శాకాహారం తగ్గిస్తుంది. నాన్ వెజ్ తినడం వల్ల మూత్ర విసర్జన ఫ్రీగా కాదు. అదే శాకాహారం తింటే ఫ్రీగా అవుతుంది. వీటితో పాలు దీర్ఘకాలిక సమస్యలను తగ్గిస్తాయి. కాబట్టి ఒక్క నెల రోజులు నాన్ వెజ్ తినకుండా ఉండండి. మీ శరీరంలో వచ్చే మార్పులను మీరే గుర్తిస్తారు.

# మినపప్పుతో ఎంత ఆరోగ్యమో తెలుసా..?

ఆయుర్వేదవైద్యంలో ఆస్తమా, పక్షవాతం, ఆర్థరైటిస్, వంటి వ్యాధుల నివారణలో కూడా ఈ పప్పును వాడుతారు. ఈ పప్పులో ప్రోటీన్లు, విటమిన్ బీ పుష్కలంగా లభిస్తాయి. మినపప్పు తీసుకోవడం వల్ల తల నొప్పి, జ్వరం, ఇంఫ్లమేషన్ వంటి సమస్యలనుంచి బయటపడొచ్చు. డయాబెటిస్ రోగులకే కాదు అందరికీ ఇది మంచి బలవర్ధకమైన ఆహారం. ఇందులో ఎసెన్షియల్ ఎమైనో యాసిడ్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. కిడ్నీల సంరక్షణలో మినపప్పు అద్భుతంగా పనిచేస్తుంది. డయాబెటిస్ రోగులకు ముఖ్యంగా కావాల్సింది హెల్తీ డైట్. అంటే ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తప్పకుండా తీసుకోవాలి. ప్రోటీన్ అండ్ ఫైబర్ ఆధారిత ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉండటమే కాకుండా బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా మినపప్పు ఇందుకు అద్భుతంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ఇందులో ఉండే పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి. పప్పు గట్ హెల్త్ ను మెరుగుపరిచి, శరీరంలోని ఐరన్ లెవల్స్ ను పెంచేందుకు సహకరిస్తుంది. గుండెను ఆరోగ్యంగా, దృడంగా ఉంచుతుంది. నాడీ బలహీనత, పాక్షిక పక్షవాతం, ముఖ పక్షవాతం, ఇతర రుగ్మతల నివారణకు వివిధ ఆయుర్వేద ఔషధాలలో మినపప్పును ఉపయోగిస్తారు. మధుమేహం ఉన్నవారికి కూడా మంచిది. మినపప్పు గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. మినపప్పులో ప్రోటీన్లు చాలా ఎక్కువగా ఉంటాయి. పొటాషియం, ఐరన, ఫోలేట్, కాల్షియం పెద్దమొత్తంలో ఉంటుంది. మినపపప్పులో రెండు రకాలుంటాయి. ఇందులో తొక్కతో ఉన్నవి తింటే మరింత ప్రయోజనకరం. ముఖ్యంగా మహిళల సౌందర్యపోషణ విషయంలో మినపప్పు ద్వారా అనేకరకాల ప్రయోజనాలు పొందవచ్చు. ఇందులో మినరల్స్ , విటమిన్స్, పుష్కలంగా ఉంటాయి. ఇవి సన్ టాన్స్ ను తొలగిస్తాయి. ఆరోగ్యవంతమైన, జుట్టుకు మినపప్పులో ఉండే పోషకాలు ఎంతగానో మేలు చేస్తాయి. బరువు తగ్గించడంలో మినప పప్పు చాలా బాగా ఉపయోగపడుతుంది.

# కంటిచూపుతో ఇబ్బందిపడుతున్నారా!



ఈ రోజుల్లో చిన్న పెద్ద అని వయసుతో సంబందం లేకుండా చాలామంది కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ కంటి చూపు సమస్యకు అనేక రకాల కారణాలు ఉన్నాయి. వాటిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలను ఎక్కువగా వినియోగించడం కూడా ఒకటి. చిన్న వయసు నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కువగా అలవాటు చేయడం వల్ల ఒక వయసు వచ్చేసరికి కంటిచూపు సమస్యతో బాధపడుతున్నారు. అలాగే సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల కూడా ఈ కంటి చూపు సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. అయితే మీరు కూడా అలా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్నప్పుడు కొన్ని రకాల నేచురల్ టిప్స్ ని ఫాలో అవ్వాలని చెబుతున్నారు. మరి అందుకోసం ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

. క్యారెట్ లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. కూరల రూపంలో కానీ లేదంటే పచ్చిగానే క్యారెట్ ని తీసుకోవడం వల్ల కంటిచూపు సమస్య నుంచి బయటపడవచ్చు. అలాగే పాలకూర బ్రోకలి వంటి ఆకుపచ్చని ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కంటి సమస్య నుంచి బయటపడవచ్చు అని చెబుతున్నారు.

వీటిలో విటమిన్ సి, ఈ , కెరోటినాయిడ్లు అధికంగా ఉంటాయి. నారింజ పండ్లను కూడా ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇందులోని విటమిన్ సి కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచి కంటి సమస్యలను దూరం చేస్తుందట. అలాగే బ్లూ బెర్రీస్ అనేది కూడా అంతిమంగా యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇది మన కళ్ళను రక్షిస్తాయని చెబుతున్నారు. అలాగే చీటిన్ అనేది ఒక రకమైన ప్రోటీన్. ఇది కంటి కండరాలను బలపరుస్తుంది. అవకాడోలో విటమిన్ ఈ, కెరోటినాయిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతున్నారు. అలాగే మొక్కజొన్నలో ల్యుటిన్, జియాక్సాంథిన్ అధికంగా ఉంటాయి. ఇవి మధ్య వయస్సు సంబంధిత కంటి సమస్యలను నిరోధిస్తాయి.

# పవర్‌ఫుల్ డ్రింక్..



ప్రస్తుతకాలంలో ఊబకాయం సమస్య చాలా మందిని వేధిస్తోంది.. అయితే.. అన్ని రకాల ప్రమాదకర వ్యాధులకు అధిక బరువు మూలం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఊబకాయం గుండె సమస్యలకు దారి తీస్తుంది.. కావున బరువును అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. స్థూలకాయం ఉన్న వారు మన వంటింట్లో ఉన్న కొన్ని దినుసుల ద్వారా అధిక బరువును తగ్గించుకోవచ్చు.. అలాంటి వాటిలో వాము ఒకటి.. వాములో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలున్న వాము.. జలుబు, మైగ్రెయిన్ తలనొప్పికి మంచి మందు. వాము పొడిని ఒక గుడ్డలో కట్టి మెల్లగా వాసన చూస్తే సమస్య తీరిపోతుంది. ఆస్తమా వ్యాధిగ్రస్తులు వాము, బెల్లం కలిపి తీసుకుంటే మంచిది. గుండెవ్యాధులు రాకుండా నివారించడంలో వాము ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఊబకాయం సమస్య ఉన్నవారు ఈ గింజలను నీళ్లల్లో వేసి మరిగించి పడుకునే ముందు తాగితే ఒక్క వారంలో బరువు తగ్గుతారని పేర్కొంటున్నారు.. చాలా మంది రాత్రిపూట నిద్రలేమితో బాధపడుతుంటారు. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. కడుపుకు సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికి పరిష్కారం వాము నీరేనని పేర్కొంటున్నారు. వాము గింజలను వేడి నీళ్లలో మరిగించి తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఇది పొట్టను శుభ్రపరచడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది. వాము నీరు శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగిస్తుంది. కేలరీలను బర్న్ చేయడం ద్వారా బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. మరిగించిన వాము నీటిని తాగడం వల్ల కడుపులోని ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఇది మీ నిద్రకు భంగం కలిగించదు. నిద్రలేమితో బాధపడేవారికి ఇది మంచి హెూం రెమెడీ అని పేర్కొంటున్నారు. శరీరం డిటాక్సిఫై అవుతుంది.. వాము నీరు వ్యర్థాలను బయటకు పంపుతుంది.

# హైడ్రా కేవలం హైదరాబాద్‌కే పరిమితమన్న సీఎం

ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న చాలా మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు.. డ్రైనేజ్‌ను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లోకి వదులుతున్నారని.. ఆ నీళ్లు హైదరాబాద్ ప్రజలు తాగాలా.. అని ప్రశ్నించారు. అందుకే కూల్చివేతలు చేపట్టినట్టు తెలిపారు. జన్వాడా ఫామ్‌హౌస్‌ను కేటీఆర్ లీజ్‌కు తీసుకున్నట్టు చెబుతున్నారని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. లీజు విషయాన్ని అఫిడవిట్‌లో ఎందుకు పేర్కొనలేదని ప్రశ్నించారు. నిబంధనలు అతిక్రమించి కట్టిన ఫామ్‌హౌస్‌ను కేటీఆర్ ఎందుకు లీజుకు తీసుకున్నారని అడిగారు. కేటీఆర్‌ను డిస్క్వాలిఫై చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల విషయంలో అధికార పార్టీ, ప్రతిపక్షం అంటూ లేదని తెలిపారు. మొదట కూల్చింది కాంగ్రెస్ నేత పళ్లంరాజు నిర్మాణాన్నే అని తెలిపారు. జన్వాడ ఫామ్‌హౌస్‌కు గ్రామ పంచాయతీ అనుమతులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలను హైకోర్టు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. హైడ్రాకు పోలీస్ స్టేషన్ స్టేటస్ ఇస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తన ఫ్యామిలీ మెంబర్స్ అక్రమ నిర్మాణాలు ఉన్నా సరే.. తనకు లిస్ట్ ఇవ్వాలని.. తానే స్వయంగా నిలబడి కూల్చేపిస్తానని తెలిపారు. ఒవైసీ కాలేజీ విషయంలో విద్యాసంవత్సరం నష్టపోతుందని సమయం ఇచ్చామని.. విద్యార్థుల భవిష్యత్ ముఖ్యం కాబట్టి ఆలోచిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 111 జీవోను గత ప్రభుత్వం ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. కానీ 111 జీవోను అలాగే ఉంచుతామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదిలా ఉంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకి ట్రాన్స్‌ఫర్ చేసిందని.. అందుకే కవితకు ఐదు నెలల్లో బెయిల్ వచ్చిందంటూ సంచలన కామెంట్లు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదే కేసులో నిందితులుగా ఉన్న కేజ్రీవాల్, సిసోడియాకు నెలలు దాటినా రాలేదని గుర్తుచేశారు.

మరోవైపు.. అందరికీ రుణమాఫీ జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కలెక్టర్ల దగ్గర గ్రీవెన్స్ పెట్టామన్నారు. రుణమాఫీపై హరీష్ రావు, కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు. రుణమాఫీ కానివారి లిస్ట్ కలెక్టరేట్‌లో ఇస్తే.. పరిశీలిస్తామన్నారు. ఇప్పటివరకు రూ.17933 కోట్లు రుణమాఫీకి జమ చేశామన్నారు. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్నవారు.. పైన ఉన్న అమౌంట్ కట్టేస్తే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు.

# హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత

దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. మంగళవారం(ఆగస్టు 27న) బెయిలు మీద జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. అయితే.. నేడు ట్రయల్ కోర్టులో విచారణ ఉండటంతో.. ధర్మాసనం ముందు హాజరై నేడు (ఆగస్టు 28న) హైదరాబాద్ నివాసానికి చేరుకున్నారు. అయితే.. కవిత తన నివాసానికి చేరుకున్న వెంటనే మొట్టమొదటగా చేసిన పని.. తన సోదరుడైన కేటీఆర్‌కు రాఖీ కట్టటమే. కేటీఆర్‌కు, కవిత మధ్య ఉన్న బాండింగ్ అలాంటిది మరి. నిన్న జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా అన్నను హత్తుకుని కవిత ఏడ్వటంలోనే వాళ్ల మధ్య ఆప్యాయత తెలిసిపోతుంది. మరి.. ఎంతో ప్రేమతో రాఖీ కట్టిన చెల్లికి కేటీఆర్ ఏం బహుమతి ఇచ్చారని ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే.. ప్రతి రాఖీ పౌర్ణమికి తన అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టే కవిత.. ఈసారి మాత్రం జైలులోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా.. కేటీఆర్ కూడా కాస్త ఎమోషనల్ అయ్యారు. ఈసారి తన సోదరి కవిత తనతో లేరని.. కానీ తనతో నేను ఎప్పటికీ అండగా ఉంటానంటూ చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. ఈరోజు తన చెల్లి రాఖీ కట్టటంతోనే.. రాఖీ ఫీలింగ్ తీరిపోయింది అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు కేటీఆర్. అయితే.. ప్రతిసారి పండుగకు ఇద్దరు రకరకాల గిఫ్టులు ఇచ్చిపుచ్చుకుంటుంటారు. అందులో ఓసారి కేటీఆర్‌కు కవిత హెల్మెట్ గిఫ్ట్ ఇచ్చి.. సరికొత్త పద్ధతికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీంతో.. వీళ్లిద్దరూ ఇచ్చుకునే బహుమతిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. రక్షా బంధన్ అంటేనే.. "నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.." అని చేసే వాగ్దానం. అయితే.. కవిత అరెస్టయినప్పటి నుంచి కేటీఆర్ ఎప్పుడుపడితే అప్పుడు ఢిల్లీకి వెళ్లటం.. బెయిల్ కోసం ప్రయత్నించటం, న్యాయనిపుణులతో చర్చలు జరపటం, అనారోగ్యానికి గురైనప్పుడు హుటాహుటిన ఢిల్లీకి చేరుకుని.. నేనున్నాననే ధైర్యం చెప్పటం.. ఇలా ప్రతిసారి కేటీఆర్, కవితకు అండగా నిలిచారు. చివరికి.. ఐదున్నర నెలల తర్వాత కవితకు బెయిల్ వచ్చిందంటే.. దాని వెనుక కేటీఆర్ చేసిన గట్టి ప్రయత్నం ఉందనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఓ సోదరికైనా.. తన ప్రతి అడుగులో.. అది కష్టమైనా సుఖమైనా తన సోదరుడు అండగా ఉండాలనే కోరిక ఉంటుంది. అలాంటప్పుడు.. ఓ చెల్లిగా కవిత జైలులో ఐదున్నర నెలల పాటు ఉండటం, అందులోనూ అనారోగ్యంలో రెండు సార్లు ఆస్పత్రిపాలు కావటం, సుమారు 11 కిలోల బరువు తగ్గిపోయిన పరిస్థితిలో.. ప్రతి సందర్భంలో తోడు ఉంటూ.. ధైర్యం చెప్పటమే కాకుండా.. బెయిల్ వచ్చేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించి చివరికి.. తనను బయటకు తీసుకొచ్చాడంటే.. ఆ సోదరికి తన అన్న దగ్గరి నుంచి అంతకన్న ఇంకేం బహుమతి కావాలి. అందులోనూ.. తాను ఓ తల్లిగా తన పిల్లలకు ఐదున్నర నెలలు దూరంగా ఉండటం ఎంత ఇబ్బందికర విషయమో అంటూ కన్నీళ్లు పెట్టుకున్న కవితను.. తన పేగుబంధానికి దగ్గర చేయటంలో కీలక పాత్ర పోషించి కేటీఆర్.. ఇంకే బహుమతి ఇచ్చి ఆ చెల్లిని అంతకంటే ఎక్కువ ఆనందపర్చగలడు. ఈ క్రమంలో.. కవితకు బెయిల్ ఇప్పించి.. రాఖీ కట్టే కంటే ముందే జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే అతిపెద్ద బహుమతిని కేటీఆర్ ఇచ్చారంటూ బీఆర్ఎస్ శ్రేణులతో పాటు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఐదున్నర నెలలుగా తనకు దూరమైన చిరునవ్వును కేటీఆర్ తన చెల్లికి గిఫ్ట్‌గా ఇచ్చారంటూ కొందరు అభివర్ణిస్తుండగా.. ఒక అన్నగా.. చెల్లికి బెయిల్ ఇప్పించటం కంటే పెద్ద గిఫ్ట్ ఇంకేముంటుందని మరికొందరు కామెంట్ చేస్తుంటే.. ప్రతి అడుగులో చెల్లికి అండగా ఉండే అన్న దొరకటమే కవితకు దొరికి పెద్ద గిఫ్ట్ అంటూ ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి రాఖీ పౌర్ణమి అయిపోయిన పది రోజులకు కవిత రాఖీ కట్టినా.. కేటీఆర్ మాత్రం విలువైన బహుమతి ఇచ్చి.. తన చెల్లి కళ్లల్లో ఆనంద పున్నమి వెలుగులు నింపారు.



# ఒంగోలులో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్

దేశవ్యాప్తంగా 234 ప్రాంతాలలో, రాష్ట్రంలో 22 పట్టణాలలో నూతనంగా ఎఫ్‌ఎం స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. మాతృభాషలో స్థానిక కంటెంట్‌ని పెంచడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రైవేట్ ఎఫ్‌ఎం రేడియో ఫేజ్ ఇల్ పాలసీ కింద ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. రూ.784.87 కోట్ల అంచనాతో 234 కొత్త నగరాల్లో 730 చానళ్ల కోసం 3వ బ్యాచ్ కిందఈ-వేలం నిర్వహణ ప్రతిపాదనకు ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రాల వారీగా నగరాలు/పట్టణాల జాబితాను, ఎఫ్‌ఎం చానళ్ల సంఖ్యను బుధవారం పీఐబీ విడుదల చేసింది. కాగా మూడు చానల్స్‌తో ఒంగోలులో ఎఫ్‌ఎం స్టేషన్ ఏర్పాటు కానుంది. నగరాలు, పట్టణాలలో ప్రైవేట్ ఎఫ్‌ఎం రేడియో రోల్ అవుట్ కోసం అపరిమితమైన డిమాండ్ ఉంది. ఉపాధి కల్పన, స్థానిక మాండలికం, సంస్కృతిని పెంపొందించడంతోపాటు స్థానికుల్లో ప్రతిభ, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తోంది. కాగా ఒంగోలులో ఎప్పుడు ప్రారంభమవుతుందన్న విషయమైవివరాలు, విధి విధానాలు తెలియాల్సి ఉంది.

# మాగాణి సాగు ప్రశ్నార్థకం

ఒంగోలు, ఆగస్టు 28 ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది కూడా మాగాణి సాగు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న సాగర్ కాలువల్లో గత ఏడాది నీరు రాక ఆయకట్టు భూముల్లో పంటలు సాగు కాలేదు. మొత్తం ఆయకట్టు 4.50 ఎకరాలు ఉండగా 3.50 లక్షల ఎకరాలలో ఆ నీరు ఆధారంగా పంటలు సాగు చేస్తారు. అందులో ఇంచుమించు లక్షన్నర ఎకరాల్లో మాగాణి, రెండు లక్షల ఎకరాలలో ఆరుతడి పంటలు వేస్తుంటారు. అయితే గతేడాది కృష్ణానదిలో ప్రవాహం లేక కాలువలకు రాక సాగర్ ఆయకట్టులో మాగాణి సాగు పూర్తిగా నిలిచిపోయింది. వర్షాధారంగా ఆరుతడి పంటలు కొంత మేర సాగయ్యాయి. వేలాది ఎకరాల వరి పంట పండే మాగా ణి భూము లు బీళ్లుగా మిగిలిపోయాయి. అయితే ఈఏడాది జూలైలోనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కింది. ఇరవై రోజులపాటు వరద కొనసాగింది. శ్రీశైలం, సాగర్‌డ్యాంలు నిండి గేట్లు ఎత్తి సముద్రానికి నీటిని వదిలారు. దీంతో ఈ ఏడాది సాగుపై సాగర్ ఆయకట్టు రైతులు పూర్తి భరోసాతో ఉన్నారు. అయితే డ్యాంలు నిండి పొంగిపొర్లుతున్నా ఉమ్మడి జిల్లాలో మాగాణి సాగు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని యంత్రాంగం ఇప్పటికే ప్రకటించింది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అందుకు ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులే ప్రధాన కారణమని చెప్తున్నారు. సాగర్ కుడి కాలువకు 132 టీఎంసీల నీరు తీసుకొనే అవకాశం స్పష్టంగా ఉంది. అయితే వాస్తవ అవసరం మరో 40 నుంచి 50 టీఎంసీల వరకూ ఉంటుంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని కుడి కాలువ పరిధిలో సుమారు 11 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే వందలాది చెరువులు, ఎస్‌ఎస్ ట్యాంకులు ఉండటంతో ఆమేరకు అదనపు నీరు అవసరం. పుష్కలంగా వర్షాలు కురిస్తే ఆమేర సాగర్ నీటి అవసరం తగ్గుతుంది. అలాంటి సమయంలో వాటా ప్రకారం వచ్చే 132 టీఎంసీలకు అటుఇటుగా ఇస్తే పంట చేతికి వచ్చేది. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు పంటలు వేశాక వర్షాలు సరిలేకపోతే సాగర్ డ్యాంలో ఉన్న నీటిని పంటలను కాపాడేందుకు ఇచ్చేవారు. రాష్ట్ర విభజన అనంతరం ఆ పరిస్థితి లేకుండా పోయింది. తక్షణం ఉమ్మడి జిల్లా కీలక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై దృష్టిసారించి రైతులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. గతంలో డ్యాంలు పొంగి గేట్లు ఎత్తిన సమయంలో కాలువలకు ఇచ్చిన నీటిని ఆ ఏడాది వాటా నీరు నుంచి మినహాయించే వారు. అలా వచ్చిన నీటితో రామతీర్థం, గుండ్లకమ్మ రిజర్వాయర్లతోపాటు మొత్తం ఎస్‌ఎస్ ట్యాంకులు, నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ చెరువులు నింపేవారు. తద్వారా వాటా ప్రకారం వచ్చే నీటిని అవసరమైనప్పుడు తీసుకొనే సౌకర్యం కలిగేది. అలాగే ఇప్పుడు తక్కువనీటి అవసరం, తక్కువ కాల పంట సాగు వంటి అంశాలను పరిశీలించి రైతులకు మాగాణి సాగుపై భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పుష్కలంగా వర్షాలు కురవడంతోపాటు నీటి సరఫరాను మెరుగ్గా చేయగలిగితే వాటా ప్రకారం వచ్చే దానితో పంట పండించుకొనే అవకాశం ఉంటుంది. కానీ ఈ ఏడాది ఇప్పటి దాకా పరిస్థితిని చూస్తే తీవ్ర వర్షాభావ పరిస్థితులే కనిపిస్తున్నాయి. రబీ సీజన్‌లోనైనా ఏమేరకు వర్షం కురుస్తుందో తెలియదు. దీన్ని గమనించిన యంత్రాంగం ముందు జాగ్రత్తగా సాగర్ ఆయకట్టుకు సెప్టెంబరు మొదటివారంలో నీరు ఇస్తున్నట్లు ప్రకటించినా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని షరతు విధించింది. ఆ మేరకు అధికారికంగా కలెక్టర్, జలవనరుల శాఖ ఎస్‌ఈలు ప్రకటన కూడా ఇచ్చారు. దీంతో ఇప్పటి దాకా కృష్ణానది పరవళ్లు చూసి నార్లు పోసిన, పోసేందుకు సిద్ధమైన రైతులు ఆందోళన చెందుతున్నారు. కుడి కాలువకు వాటా ప్రకారం ఇచ్చే 132 టీఎంసీలతోనే సర్దుకోవాల్సి ఉంటుంది. అందులో ఉమ్మడి జిల్లాకు 43శాతం వాటా ప్రకారం 56.70 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏడాది సాగుకు 57 టీఎంసీలు, తాగునీటికి 12 టీఎంసీలు వెరసి 69 టీఎంసీలు అవసరంగా ఎన్‌ఎస్‌పీ ఒంగోలు సర్కిల్ అధికారులు అంచనా వేశారు. ఈమేరకు నెలక్రితమే ఉన్నతాధికారులకు నివేదించారు. అంటే వాటా ప్రకారం జిల్లాకు వచ్చే నీటి కన్నా వాస్తవ అవసరం దాదాపు 12 టీఎంసీలు అధికంగా ఉంది. ఆ మేర అదనపు నీరు సాగర్ నుంచి ఏ మేరకు వస్తుందన్నది అనుమానమే.

# పంచాయతీలకు నిధులొచ్చాయ్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 28: నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలకు ఊరట లభించింది. ఎట్టకేలకు ఆర్థిక సంఘం నిధులు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీల జనరల్ ఫండ్‌తోపాటు ఆర్థికసంఘం నిధులను కూడా లాగేసుకోవడంతో గ్రామాల్లో ఎలాంటి పనులు చేసేందుకు అవకాశం లేకుండాపోయింది. నిధుల కోసం వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌లు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అ?ధికారంలోకి రావడంతో స్థానిక సంస్థల పాలకవర్గాలకు ఊరట కలిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెండింగ్‌లో ఉన్న ఆర్థికసంఘం నిధులను పంచాయతీలకు కేటాయించే విధంగా చొరవ తీసుకున్నారు. ఐదురోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేశారు. అవి రెండు రోజులుగా జిల్లాలోని గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు జిల్లాలోని 729 గ్రామపంచాయతీలకు రూ.37.95 కోట్లు, వడ్డీ కింద రూ.4.64 లక్షలు పంచాయతీ అకౌంట్లలో పడిపోయాయి. ఒక్కో పంచాయతీకి సరాసరిన రూ.1.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ వచ్చాయి. ఈ ఆర్థిక సంఘం నిధులు బేసిన్ గ్రాంటు కింద రూ.15.18 కోట్లు, వడ్డీ కింద రూ.3.20 లక్షలు, టైడ్ గ్రాంట్ కింద రూ.22.77 కోట్లు, దాని వడ్డీ కింద రూ.1.44 లక్షలు కలిపి సుమారు రూ.38 కోట్ల మేర వచ్చాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు అవకాశం కలిగింది. ప్రభుత్వం ఇటీవల పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామసభలను నిర్వహించింది. వాటిలో ఉపాధి పథకం అనుసంధానంతో రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్ల నిర్మాణాలు, ఆర్థిక వనరులను పెంచేందుకు అవసరమయ్యే పలు రకాల పనులను అధికారులు ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు మంజూరుకావడంతో వాటి ద్వారా ఆయా పనులను సత్వరమే చేపట్టనున్నారు. మరోవైపు ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుతోపాటు పలురకాల పనులు చేపట్టేందుకు దోహదపడనుంది. నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలను పూర్వవైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవడం పట్ల పాలకవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!

క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఈ క్రమంలో కేబినెట్ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది మంత్రివర్గం. డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో మొదటి సారి పేపర్‌లెస్ ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించింది. అజెండా మొదలు.. నోట్స్ వరకు అన్ని ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందజేశారు. కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు మంత్రివర్గ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. 2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి నేడు మొదటి ఈ %-% కేబినెట్ సమావేశాన్ని నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం. ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళ ఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఈ- కేబినెట్ నిర్వహించింది. ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ ఇలా అన్నీ ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరుగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం. కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుంటుంది. కేబినెట్ నిర్ణయాల అమలు స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్‌ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది. అవసరమైతే వర్చువల్ కేబినెట్ సమావేశాన్ని ఈ %-% ఆఫీస్ తో అనుసంధానం చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది. రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు మరియ భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుంది. కనుక దీనిపై ఒక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు. రివర్స్ టెండర్ విధానం రద్దు చేసిన కేబినెట్. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదించింది. 2019లో లోపభూయిష్టంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండర్ విధానానికి స్వస్తి పలుకుతూ రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేబినెట్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ యాక్ట్ %-% 2018 సెక్షన్ 4 ప్రకారం సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మేజర్ ప్రాజెక్టుల్లో భాగంగా తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్ పరిధిలో సాగయ్యే 89,449 ఎకరాలు, మీడియం ప్రాజెక్టుల క్రింద మడ్డువలసలో సాగు అయ్యే 24,877 ఎకరాలు, సూరంపాలెం మీడియం ప్రాజెక్టు క్రింద 11,931 ఎకరాలు మొత్తంగా 1,26,257 ఎకరాల ఆయకట్టు పరిధిని స్థిరీకరించడం, సంబంధిత ప్రాంత ఓటర్ లిస్ట్ జాబితాను నవీకరించి 90 రోజుల్లోగా సాగునీటి రైతు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ అండ్ ఫార్మేషన్ ఆఫ్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ నిబంధనలు %-% 2003 (జీవో ఎం.ఎస్ నంబర్ 20, , తేది: 20.02.2003) లోని రూల్ 12 (5) ను తొలగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం. ప్రస్తుత పనులు చేపడుతోన్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీలు తమ అగ్రిమెంట్ల రేట్లు, ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తూ 6000 క్యూసెక్కుల సామర్థ్యమున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసేందుకు తయారుచేసిన సమగ్ర ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎడమ కాలువ పనులకు సంబంధించిన ప్రీ-క్లోజ్డ్ ప్యాకేజీలలో మిగిలిన బ్యాలెన్స్ పనుల నుండి అవసరమైన / క్లిష్టమైన పనులను రూ. 1226.68 కోట్ల అంచనా వ్యయంతో %ాశీ=% 2024-25 లో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వర్షాలు బాగా కురుస్తున్నందున ప్రస్తుత సీజన్ లో అన్ని రిజర్వాయర్లు, చెరువులు నిండే విధంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే, విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. విశాఖపట్టణానికి మొదట లిఫ్ట్ విధానంలో నీరు అందిస్తాం.. పోలవరం పూర్తైన తర్వాత గ్రావిటీ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794